నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
బుధవారం 1 జనవరి 2025 8 పేజీలు



# నిర్మాణంలో ఉండగానే ప్రాజెక్టుకు పగుళ్ళు

- "మామూలు"గా తీసుకుంటున్న అధికారులు
- నిర్లక్ష్యం అధికారులది.. ..అపఖ్యాతి రోళ్ళవాగుది
- కొత్త సంవత్సరంలో అయినా పనులు పూర్తయ్యేనా...?

సూర్య జగిత్యాల

గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని రోళ్ళవాగును ఆధునీకరిస్తే జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గాల రైతులకు వరప్రదాయినిగా మారుతుందనుకున్న ప్రాజెక్టు కాంట్రాక్టర్ల కాసుల కక్కుర్తి కారణంగా అబాసుపాలవుతుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చివరి భూములకు సాగు నీరందించే లక్ష్యంగా గత ప్రభుత్వాలు ప్రాజెక్టు ఆధునీకరణ పనులు చేపట్టగా కాంట్రాక్టర్ల కాసుల కక్కుర్తిని అధికారులు "మామూలుగా" తీసుకుని పట్టించుకోకపోవడంతో నిర్మాణంలో ఉండగానే ప్రాజెక్టు కట్ట పగుళ్ళు చూపుతుంది. 2లో



భార్య మేనమామపై విచక్షణారహితంగా

## కత్తితో దాడి

- దాదాపు 30 చోట్ల కత్తి గాయాలు
- 'ఖని' లో కలకలం సృష్టించిన కత్తిపోట్లు

సూర్య-గోదావరిఖని: 2లో





లోయర్ మానేరు జలాశయం నుంచి 2లో

## ఆయకట్టుకు నీటి విడుదల

- స్విచ్ ఆన్ చేసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి





నకిలీ సర్టిఫికెట్లు 2లో

## తయారు చేస్తున్న ముఠా అరెస్ట్

సూర్య రాజన్న సిరిసిల్ల

- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





## ఆన్ లైన్ గేమ్‌లో సైబర్ నేరగాళ్ల మోసాలు

- ఓ బిటెక్ విద్యార్థి ఉరివేసుకొని ఆత్మహత్య

సూర్య, వీణవంక

ఆన్ లైన్ గేమ్ లో సైబర్ నేరగాళ్ల మోసాలకు ఓ బీటెక్ విద్యార్థి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.... కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామానికి చెందిన గుమ్మడి సృజన్ - ఉమ దంపతుల పెద్ద కుమారుడు రిషి వర్ధన్ బిటెక్ చదువుతున్నాడు. టెలిగ్రామ్ లో వచ్చిన మెసేజ్ ను ఓపెన్ చేయడంతో మా కంపెనీలో పెట్టుబడి పెడితే (మిగతా 2లో)



# నిర్మాణంలో ఉండగానే ప్రాజెక్టుకు పగుళ్ళు

**సూర్య జగిత్యాల**

ఇటీవల కురిసిన వర్షాలకు కట్టకు పోసిన మట్టి మొత్తం కొట్టుకుపోయింది. ఈ క్రమంలో ఎస్సారెస్పీ నుండి యాసంగి పంటలకు నీరు వదిలితే ప్రాజెక్టులో నీరు నిలువ ఉండక పోగా నీరంతా వృదాగా పోయి పంటలకు కూడా నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. దీంతో రోళ్ళవాగు ప్రాజెక్టు పై రైతులు ఆశ వదులుకునే పరిస్థితి నెలకొంది. జగిత్యాల నియోజకవర్గంలోని బీర్పూర్ శివార్లలో రోళ్ళవాగు ప్రాజెక్టు నీటి నిలువ సామర్థ్యం గతంలో 0 .25 టి ఎం సి లు ఉండగా చివరి భూములకు సాగు నీరందడం కష్టమౌతుండేది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పటి నిజామాబాద్ ఎంపీ కవిత ప్రాజెక్టు ఆధునీకరణ కోసం ప్రత్యేక చొరవ చూపి నిధులు మంజూరు చేపించారు. తొలుత 63 కోట్లతో



ఆధునీకరణ పనులు ప్రారంభించి ఆ నిధులు సరిపోక దాదాపు రెట్టింపు నిధులతో పనులను ప్రారంభించారు.

**నిర్మాణంలో ఉండగానే అనేక అడ్డంకులు**

రోళ్ళవాగు ప్రాజెక్టు నిర్మాణంలో ఉండగానే అనేక అడ్డంకులు ఎదురయ్యాయి. ప్రాజెక్టు నీటి నిలువ సామర్థ్యం 2 టి ఎం సి లకు పెంచడం కోసం కట్ట ఎత్తు పెంచుతున్న తరుణంలో రెండు సంవత్సరాల క్రితం కురిసిన భారీ వర్షాలకు కట్ట తెగిపోయి నీరు వృధా పోవడమే కాకుండా చేతిక ందే పంటలు నీటి పాలయ్యాయి. అధికారుల తప్పిదంతోనే ప్రాజెక్టు కట్ట తెగిపోయిందని అప్పట్లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తీవ్రంగా విమర్శి ంచారు. మరోవైపు 810 ఎకరాల భూమి ముంపుకు గురవుతుందని గుర్తించిన అధికారులు పరి హారం చెల్లించే క్రమంలో అనేక వివాదాలు చో టు చేసుకు న్నాయి. ప్రాజెక్టు నిర్మాణంలో 53 వేల చెట్లు నీట మునగనున్నట్టు ఫారెస్ట్ అధికా రులు నివేదికలు సమర్పించగా 335 హెక్టార్ల రెవెన్యూ భూమిని అటవీ శాఖకు అప్పగించారు. ప్రస్తుతం ఫారెస్ట్ శాఖ నుండి పూర్తిస్థాయి అనుమతులు రాకపోవడంతో ప్రాజె క్టు పనులు నిలిపివేశారు. కాగా ప్రాజెక్టు పర్యవేక్షణలో



కొందరు అధికారులు ధీర్ఘ కాలంగా కొనసాగడం వల్ల కూడా ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యత కొరవడి పనులు నత్త నడకన కొనసాగు తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే జగిత్యాల నియోజకవర్గంలో ఇద్దరు ఎమ్మెల్సీలు, ఓ ఎమ్మెల్యే ఉండగా రైతులకు ఎంతో ఉపయోగ కరంగా ఉండే రోళ్ళవాగు ప్రాజెక్టు అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా నాణ్యత కొరవడటం విడ్డూరంగా ఉందని స్థానికంగా ప్రచారం జరుగుతుంది. ఇప్పటికైనా అధికారులు రోళ్ళ వాగు ప్రాజెక్టు నిర్మాణానికి ఉన్న అడ్డంకులు తొలగిపోయేలా వేగవంతంగా చర్యలు చేపట్టి పూర్తి నాణ్యత తో ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తేవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# భార్య మేనమామపై విచక్షణారహితంగా కత్తితో దాడి

**సూర్య-గోదావరిఖని:**

ప్రేమించి వివాహం చేసుకున్నాడు.. ఆ తర్వాత భార్య భర్తల మధ్య కలహాలు.. మధ్యవర్తిత్వం వహించిన మేనమామను టార్గెట్ చేసి దాదాపు 30 కత్తిపోట్లతో కసిగా పొడిచిన నిందితున్ని స్థానిక పోలీసులు ఐదు గంటల్లో పట్టుకుని మంగళ వారం సాయంత్రం న్యాయస్థానం ఎదుట హాజరు పరిచారు. వివరాల్లోకి వెళితే పట్టణంలోని వినోభ నగర్ కు చెందిన కాళ్ళ పూజను మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రానికి చెందిన చెందిన గొల్ల శ్రావణ్ ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. కొంతకాలం వీరి దాంపత్యం అన్యోన్యంగా సాగినప్పటికీ, ఇరువురి మధ్య మనస్పర్ధలు మొదలయ్యాయి. దీంతో పూజ గోదావరిఖని పట్టణంలోని తల్లిదండ్రుల ఇంటికి వచ్చింది. భార్య భర్తల మధ్యలో గొడ వలు జరుగుతున్న విషయాన్ని తెలుసుకున్న పూజ మేనమామ నంది శ్రీనివాస్ ఇరువురి మధ్య సయోధ్య కుదిరిచ్చేందుకు ప్రయత్నించినప్పటికీ విఫలమౌతూ వచ్చాడు. ఈ క్రమంలో మంగళ వారం శ్రావణ్ గోదావరిఖని కి వచ్చి శ్రీనివాస్ కు ఫోన్ చేశాడు. మాట్లాడేది ఉంది అని చెప్పడంతో శ్రీనివాస్ ఉన్న చోటికి శ్రావణ్ వెళ్లి అతని మోటారుసైకిల్ పై పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలకు తీసుకొని వెళ్ళాడు. ముందస్తు పథకం ప్రకారం శ్రీనివాస్ మాట్లాడుతున్న సమయంలోనే శ్రవణ్ తన వెంట తెచ్చుకున్న కత్తితో ముఖం, పొట్ట భాగంలో విచక్షణారహి తంగా దాడి చేశాడు. దాదాపు 30 వరకు కత్తిపోట్లు శ్రీనివాస్ పై ఉన్నట్లు స్థానికులు గుర్తించగా, ఈ దాడిని ఆపేందుకు ఆ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు ప్రయత్నించినప్పటికీ వారిని కూడా భయభ్రాంతులకు గురిచేసి ఇక శ్రీనివాస్ చనిపోయాడు అని నిర్ధారించుకొని శ్రావణ్ తన భార్యకు ఫోన్ చేసి చంపేశాను అని చెప్పి మోటార్ సైకిల్ పై పారిపోయినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానిక వన్ టౌన్ పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని, సీఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో నాలుగు పార్టీలుగా విడిపోయి ఐదు గంటల్లోనే నిందితుడు శ్రీనివాసును అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు సాయంత్రం గోదావరిఖని ఏసిపి మడత రమేష్ స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో నిందితుడు శ్రీనివాస్ అరెస్టును చూపించారు. నిందితుడు తాను చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు భార్యపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ఈ దారుణానికి పాల్పడ్డాడని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తాము పటిష్టమైన చర్యలు తీసుకోవడమే కాకుండా, అనుమానితులపై ఇంకా నిఘా పెంచుతామని ఏసిపి తెలిపారు

# నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ముఠా అరెస్ట్

**-ఐదుగురిని అదుపులోకి తీసుకున్న సిరిసిల్ల పోలీసులు. - నిందితుల నుండి నకిలీ సర్టిఫికెట్లు తయారుచేసే పరికరాల స్వాధీనం**

**- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల పట్టణంలో నకిలీ సర్టిఫికెట్లు తయారు చేసే ముఠా గుట్టు రట్టయింది. నకిలీ సర్టిఫికెట్లు తయారు చేసి విక్రయిస్తున్న ఐదుగురు సభ్యుల ముఠాను రాజన్న సిరిసిల్ల జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ నిందితుల వివరాలు వెల్లడించారు. సిరిసిల్ల పట్టణానికిచెందిన రిటైర్డ్ టీచర్ సిరిపురం చంద్రమౌళి(61), పోలు ప్రకాష్(51), బొడ్డు శివాజీ(43), చిలుక బాబు(45), బిట్ల విష్ణు(48), శీలం రాజేష్ లో ఒక ముఠాగా ఏర్పడి నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్నారని వెల్లడించారు. ఇటీవల రిమాండ్ అయిన ఒక వ్యక్తి కేసులో నకిలీ సర్టిఫికెట్ తో షూరిటీ సమర్పించారన్న సమాచారం మేరకు విచారణ చేపట్టగా సిరిసిల్ల పట్టణ పరిధిలోని గాంధీనగర్ కి చెందిన సిరిపురం చంద్రమౌళి అనే రిటైర్డ్ టీచర్ వద్ద బోయినపల్లి ఎమ్మార్వో, సివిల్ అసిస్టెంట్ సర్జన్,గ్రామ



పంచాయతీ సెక్రటరీ పేరుతో పాటు మరి కొంత మంది వీఐపీల పేరుతో ప్రభుత్వం జారీ చేసే సర్టిఫికెట్లకు సంబంధించిన నకిలీ స్టాంపులు బయటపడ్డాయని ఎస్పీ తెలిపారు. ప్రభుత్వ ఆఫీసుల నుండి జారీ చేసే సర్టిఫికెట్లు,కోర్టులో బెయిల్ కొరకు సూరిటీగా ఇచ్చే ప్రాపర్టీ వాల్యూయేషన్ సర్టిఫికెట్లు, ప్రభుత్వ ఆఫీసుల నుండి ఇచ్చే వయస్సు సర్టిఫికెట్లు, ప్రభుత్వ స్కూళ్లలో నుండి ఇచ్చే డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్లు,ఆసుపత్రుల నుండే ఇచ్చే వివిద మెడికల్ సర్టిఫికెట్లు,కల్యాణ లక్ష్మి పొందడానికి నకిలీ అర్హత పత్రాలు, విఐ పిలు ఇచ్చే లెటర్ ప్యాడ్ కూడా దొరికాయని ఆయన తెలిపారు. అర్హత లేని వారికి, సంబం ధిత పత్రాలను సమర్పించలేని వారికి,పై ఆఫీ సులలో నుండి సర్టిఫికెట్లు పొందలేని వారికి, నకిలీ సర్టిఫికెట్లను తయారు చేసి వాటిని సంబదిత ప్రభుత్వ ఆఫీసులలో సమర్పించి ప్రభుత్వాన్ని, ప్రజలను మోసం చేస్తున్నారన్న విషయం విచారణలో వెలుగు చూసిందని ఎస్పీ వివరించారు. ఈ కేసులో చంద్ర మౌళిని అదుపులోకి తీసుకొని విచారించగా ప్రకాష్, శివాజీ,రాజేష్ సహకరి స్తున్నారని తెలిసిందన్నారు. చందుర్తి మండల ం,ఆనంతపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ వీరి వద్ద నకిలీ ఫ్యామిలీ సర్టిఫికెట్ పొంది లబ్ధి పొందారని,విష్ణు అనే వ్యక్తి వీరి వద్ద నకిలీ వాల్యువేషన్ సర్టిఫికెట్ తీసుకొని ఇతరులకు ఇవ్వడం జరిగింద న్నారు.ఇట్టి కేసుపై లోతుగా విచారణ చేపట్టి చర్యలు తీసుకోవడం జరుగు తుందని ఎస్పీ వివరించారు. నిందుతులలో 5గురిని మంగళవారం రిమాండ్ కి తరలిం చామని పరారీలో ఉన్న మరో వ్యక్తి కోసం గాలిం పు చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. టాస్ఫోర్స్ సి.ఐ సదన్ కుమార్,టాస్ఫోర్స్ సిబ్బంది .

# లోయర్ మానేరు జలాశయం నుంచి ఆయకట్టుకు నీటి విడుదల

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



యాసంగి సీజన్‌కు గాను లోయర్ మానేరు జలాశయం నుంచి కాకతీయ కెనాల్ ద్వారా ఆయకట్టుకు సాగు నీటి విడుదలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం ప్రారంభించారు. జలాశయం నీటిలో పూలను చల్లి రెగ్యులేటర్ గేట్ వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం స్విచ్ ఆన్ చేసి కెనాల్ కు నీటి విడుదల ప్రారంభించారు. ఆయకట్టు విస్తీర్ణం, జలాశయం సామర్థ్యం, విడుదల చేస్తున్న నీటి కెపాసిటీ గురించి నీటిపారుదల శాఖ ఎస్.ఈ పెద్ది రమేష్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నీటి విడుదల కొనసాగించాలన్నారు.యాసంగి సీజన్ కు గాను మొత్తం 44.480 టి.ఎం.సిల నీటిని విడుదల చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఎస్.ఈ రమేష్ తెలిపారు. మొత్తం 6 లక్షలా 97 వేలా 708 ఎకరాలకు వచ్చే మార్చి 31 వరకు నీటి విడుదలను కొనసాగిస్తామని తెలిపారు. జోన్ 1, జోన్ 2 పరిధిలో ఉన్న ప్రాంతాలకు ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో నీటి విడుదలను కొనసాగిస్తామన్నారు. రోజుకు 4000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తామని తెలిపారు. 11 టీఎంసీల నీటిని మధ్య మానేరు ద్వారా, ఐదు టీఎంసీల నీటిని ఎస్సారెస్పీ ప్రాజెక్టు ద్వారా సేకరించి విడుదల చేస్తామన్నారు. ప్రస్తుతం లోయర్ మానేరు జలాశయంలో 22.870 టిఎంసిల నీటి నిలువ ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఈ నాగభూషన్ రావు, డి.ఈ శ్రీనివాస్, ఏఏఈలు వంశీధర్, దీపిక, సంజన, కిరణ్ పాల్గొన్నారు.

# ఆన్ లైన్ గేమ్ లో సైబర్ నేరగాళ్ల మోసాలు

**(మొదటి పేజి తరువాయి)**

లాభాలు డబుల్ వస్తాయని ఆశ చూపడంతో మొదటగా రూ. 5000, 6000, 25000, 65000 పెట్టాడు. 1,50,000 ప్రాఫిట్ చూపించిన మోసగాళ్లు 2 లక్షల 50 వేలు కడితే మీ డబ్బులు రిఫండ్ చేసుకోవచ్చని చెప్పారు. అకౌంట్ లో అప్పటికే డబ్బులు పూర్తిగా అయిపోయాయి. ప్రాఫిట్ డబ్బులు విత్ డ్రా చేసుకోవడానికి ఆప్షన్ ఇవ్వకపోవడంతో మోసపోయానని గమనించిన రిషి వర్ధన్ తల్లిదండ్రులకు ఏం సమాధానం చెప్పాలో అర్థం కాక సోమవారం సాయంత్రం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. స్కూల్ నుండి వచ్చిన తమ్ముడు కిటికీలో నుండి చూడడంతో అన్న ఉరివేసుకున్నాడని కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి తలుపులు పగలగొట్టి హాస్పటల్ కు తరలించే లోపే మృతి చెందాడని వైద్యులు తెలిపారు. కన్నా కొడుకు విగత జీవిగా మారడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. అమ్మ నాన్న నేను మోసపోయాను నా చావుకు ఎవరు కారణం కాదని సూసైడ్ నోట్ లో రాసి చనిపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు రోదనలు మిన్నంటాయి. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని వీణవంక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# గెలుపోటములు సహజం

**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆటల్లో గెలుపు ఓటములు సహజమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు అన్నారు. మంగళవారం కమాన్ పూర్ మండలంలోని ఆదర్శనగర్ గ్రౌండ్ లో అబెంగుల శివాజీ, ముత్యాల అంజి ఆధ్వర్యంలో డిసెం బర్-31 పురస్కరించుకొని క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించగా కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఫైనల్ లో జూలపల్లి-కమాన్ పూర్ జట్లు పోటీ పడగా కమాన్ పూర్ జట్టు విజేతగా నిలిచింది. కమాన్ పూర్ జట్టు మొదటగా బ్యాటింగ్ చేసి 105 పరుగులకు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన జూలపల్లి జట్టు 100 పరుగులకు ఆల్ అవుట్ అయింది. దీంతో కమాన్పూర్ జట్టు విజేతగా నిలిచింది. కమాన్పూర్ జట్టుకు 4000 రూపాయలను కమాన్ పూర్ మండల శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు చేతుల మీదుగా అందజేశారు. రన్నర్ ఆఫ్ జట్టుకు 2000 రూపాయలను నగదును అందజేయడం జరిగింది. ఈ క్రీడల్లో ఇరుగురాళ్ల కుమార్, అనవేన కొండయ్య, క్రీడాకారులు జంగిలి రమేష్, మట్ట రమేష్, శివాజీ, రఘు, రాకేష్, శ్రీకాంత్, సాయి, రాకేష్, రఘు, శ్రీనివాస్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



# ప్రజాస్వామ్యంలో దిన పత్రికల పాత్ర కీలకం

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర కీలకమని సిరిసిల్ల మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళా చక్రపాణి అన్నారు. మంగళవారం సూర్య దిన పత్రిక 2025 క్యాలెండర్ మున్సిపల్ చైర్పర్సన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న సంఘటనలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచుతూ పత్రికలు ప్రజా చైతన్యానికి కృషి చేస్తున్నాయని కొనియాడారు. సూర్య దినపత్రిక ప్రజలకు మేలు జరిగే కథనాలను అందిస్తూ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. న్యాయ, శాసన, రక్షణ వ్యవస్థలతోపాటు పత్రికా వ్యవస్థలు కూడా ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలని వెల్లడించారు. నిష్పక్షపాతంగా, ప్రజా శ్రేయస్స లక్ష్యంగా పత్రికలు పనిచేయాలన్న ఆమె, అవసరమైతే ప్రభుత్వాలు చేస్తున్న తప్పులను కూడా ఎండ గట్టేందుకు వెనుకాడ వద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల శాఖ అధ్యక్షులు శ్రీ జిందం చక్రపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, పద్మశాలి సంఘం సిరిసిల్ల యువజన విభాగం అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ సభ్యులు గుండ్లపల్లి పూర్ణచందర్, బిఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల శాఖ ఉపాధ్యక్షులు, మజీద్ కమిటీ మాజీ అధ్యక్షులు ఎండి సత్తర్, మజీద్ కమిటీ అధ్యక్షులు మాజీ షేక్ యూసఫ్, మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సాదిక్ రీనా బాబా, కూర శ్రీధర్, చెరాల స్వాతి శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల సూర్య పేపర్ ఆర్సి ఇంచార్జ్ మధు, విలేకరులు భీమనాతిని శ్రీనివాస్, జలగం అనిల్ కుమార్ సూర్య దినపత్రిక రిపోర్టర్లు పాల్గొన్నారు.

# సూర్య దినపత్రిక
# నూతన క్యాలెండర్ 2025ను ఆవిష్కరించిన సిరిసిల్ల రూరల్ సీఐ

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రములో పోలీస్ స్టేషన్ కార్యాలయంలో సూర్య దినపత్రిక క్యాలెండర్ సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వార్తలను అందించటంలో వేగం నిజాలను నిక్కచ్చిగా చెప్పటంలో చూపే దైర్యం సాధ్యమని కొనియాడారు. మారుతున్న ప్రపంచంలో ఉరుకుల, పరుగుల విధానంలో ఆర చేతిలో తాజా వార్తలను అందించటంలో సూర్య పత్రిక విజయవంతం అయిందన్నారు. పాఠకుల మనసులను దోచుకుందని, వాస్తవాలను అందించే పత్రికగా ప్రజల్లో ఒక ప్రత్యేక మైన నమ్మకాన్ని అనతి కాలంలోనే సాధించుకో వటాన్ని విశేషంగా చెప్పుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి ఎస్సై రామ్మోహన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్య తెలంగాణే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## - మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయాల ఎల్లయ్య

**సూర్య కోనరావుపేట**



ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు. మంగళవారం కోనరావుపేట మండలంలోని నాగారం గ్రామానికి చెందిన వంగపల్లి శ్రీనివాస్‌కు మంజూరైన ఎల్‌ఓసిని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన వంగపల్లి శ్రీనివాస్ వ్యవసాయ పనులు చేస్తుండగా రోడ్డుపై నుండి జారిపడి మెడ కింది భాగంలో నాలుగు ఎముకలు విరిగాయి. విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా బాధితుడు శ్రీనివాస్ మెరుగైన వైద్యం కోసం రూ. 2.50 లక్షల ఎల్‌ఓసి మంజూరు చేశారు. రాష్ట్రంలో ఎవరు కూడా అనారోగ్యంతో బాధ పడవద్దని, గ్రామీణ ప్రాంత ప్రజలకు కూడా కార్పొరేట్ వైద్యం అందించి, ప్రభుత్వం సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఎల్ వో సి మంజూరుకు కృషిచేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వెంగళి వెంకన్న, అప్పాల, నాగభూషణం, నాయిని ప్రభాకర్ రెడ్డి, నాయకులు కర్రోళ్ళ భాస్కర్, బొమ్మన భాస్కరరావు, బొర్ర రవీందర్, మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి ప్రభాకర్ గ్రామ అధ్యక్షులు మేకల స్వామి, ముధం వెంకటేశం సుర ప్రశాంత్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# 25 కిలోల బియ్యం వితరణ

**సూర్య వీర్నపల్లి 01**



వీర్నపల్లి మండలం బంజర గ్రామంలో కత్తెరపాక రాజయ్య ఇల్లు షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైంది వారి కుటుంబానికి తక్షణ సహాయం కింద 25 కిలోల బియ్యంను ఆర్ ఐ సంతోష్ మంగళవారం తక్షణ సాయం కింద అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధైర్య పడవద్దు ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏం సి డైరెక్టర్ దేవయ్య, గ్రామస్తులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలం తడగొండ గ్రామ మాజీ సర్పంచ్ చిందం రమేష్ గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో గ్రామములో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలతో ఈ నూతన సంవత్సరం సంతోషంతో గడపాలని ఆ భగవంతున్ని కోరుతున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య బోయినపల్లి**



బోయిన్పల్లి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో సోమవారం నూతన కార్యవర్గం ఎన్నికలు నిర్వహించరు. ఎన్నికల్లో ఏకగ్రీవంగా మండల అధ్యక్షునిగా వేముల చిరంజీవి, ఉపాధ్యక్షునిగా దూస రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా మొహమ్మద్ షాదుల్, క్యాషియర్‌గా రోమాల తిరుపతి, అలాగే ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు అందరి సమక్షంలో ఎన్నికలు నిర్వహించమని తెలిపారు.

# గ్రంథాలయ సంస్థకు నిధులు కేటాయించాలని సీఎంకు చైర్మన్ వినతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లోని తన నివాసంలో కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ కలిసి వినతి పత్రం అందజేశారు. కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థకు ఎస్డిఎఫ్ (స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్)ను ఇవ్వాలని కోరినారు.

# బోయిన్పల్లి మండల ఉపాధి హామీ మండల కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య బోయినపల్లి**



మండలం ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ల నూతన కార్యవర్గాన్ని సోమవారం అనుకున్నారు. అధ్యక్షులుగా రంగు తిరుపతి, ఉపాధ్యక్షులుగా ఎలగుర్తి దుర్గయ్య, జనరల్ సెక్రటరీగా కుర్మ సురేష్, కోశాధికారిగా గోనే జయంత్, సభ్యులుగా బూరుగు పుష్పలత, బూర్ల కళ్యాణి, రమణా రెడ్డి కనకరాజులు ఎన్నికైనట్లు తెలిపారు.

# అనుమతి లేకుండా తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

## - ఇరువురి రిమాండ్

**సూర్య, ఇల్లంతకుంట**

అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని, ఇరువురిని రిమాండ్ తరలించినట్లు ఎస్సై. కే. శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు మంగళవారం పొత్తురు గ్రామ శివారు లో గల బిక్క వాగు నుండి వల్లంపట్ల గ్రామం నకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్ల ను స్వాధీన పరచుకొని పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చి కేసు నమోదు చేసి, కర్ల రమేష్, మారుపాక వంశీ అనే ఇరువురిని రిమాండ్ చేసినట్లు తెలిపారు.

# బాలికలు ఆత్మస్థైర్యంతో ముందుకు పోవాలి

**సూర్య,ఇల్లంతకుంట**



బాలికలు ఆత్మస్థైర్యంతో ముందుకు పోవాలని పోలీసులు సూచించారు. మండల కేంద్రంలోని వాణి నికేతన్ హైస్కూల్లో మంగళవారం పోలీస్ అక్క కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిలు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే పోలీసులకు సమాచారం అందివ్వాలి అన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలోహెడ్ కానిస్టేబుల్ దేవేందర్ రెడ్డి, మహిళా కానిస్టేబుల్ ప్రవళిక, కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డిలతోపాటు విద్యార్థినీలు పాల్గొన్నారు.

# సయ్యద్ ఫసీదుద్దిన్‌కు ఏఎస్సైగా పదోన్నతి

**సూర్య, ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న సయ్యద్ ఫసిదుద్దీన్‌కు ఏఎస్సైగా పదోన్నతి రాగా మంగళవారం జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ అఖిల్ మహాజన్ చేతుల మీదుగా వన్ స్టార్ అందజేశారు. ఈ సందర్భంగా ఫసీదుద్దీన్‌కు ఎస్సై కే. శ్రీకాంత్ గౌడ్, హెడ్, పోలీస్ కానిస్టేబుళ్ళు అభినందనలు తెలిపారు.

# విద్యార్థులు, యువత తమ లక్ష్యాల దిశగా ముందుకు వెళ్లాలి

## - మిత్రులకు శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**సూర్య కొత్తపల్లి**



విద్యార్థులు, యువత తమ లక్ష్యాల దిశగా ముందుకు వెళ్లాలి అని కొత్తపల్లి మాజీ ఉప సర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. మిత్రులకు శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరంలో తాము ఎంచుకున్న లక్ష్యాలు దిశగా ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# నియోజకవర్గ అభివృద్ధికి కల్వకుంట్ల సేవలు అభినందనీయం

## - కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబొద్దిన్ పాషా

**సూర్య మెట్‌పల్లి**

కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి టీపీసీసీ నాయకులు కల్వకుంట్ల సుజీత్ రావు అందిస్తున్న సేవలు అభినందనీయమని, ఆయన సేవలు నిరంతరం కొనసాగాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబొద్దిన్ పాషా అన్నారు. మంగళవారం టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు జన్మదినం సందర్భంగా ఆయనను కలిసిన పాషా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుజీత్ రావు చిత్రంతో ప్రత్యేకంగా రూపొందించిన పొటో ఫ్రేంను ఏఎంసి చైర్మన్ కూన గోవర్ధన్‌తో కలిసి గిఫ్ట్‌గా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సహకారంతో కోరుట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి



చేయడానికి సుజీత్ రావు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రధానంగా అర్హులైన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడానికి తన వంతు సహకారాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా కోరుట్ల నియోజకవర్గంలో అవసరమైన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, ఎల్‌ఓసీ చెక్కులు అందించడానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. కోరుట్ల నియోజకవర్గంలోని గ్రామాలు,పట్టణాలు ఇలా అన్ని ప్రాంతాల్లో అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నారని అన్నారు. నియోజకవర్గంలో అపరిష్కృత సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళుతుండడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కోరుట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి అన్ని రకాల సహకారం అందిస్తారని ఆశ భావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల నుండి ఆయనకు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి తాము సైతం భాగస్వాములు అవుతుండడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఆయన ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆ దేవుని కోరుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో టిపిసిసి ఫిషర్ మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు అందె మారుతి బాపూజీ, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ కూన రాకేష్, నాయకులు వెంకటగిరి,మొగిలి, రాజేందర్, శీను, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ అభివృద్ధికి రాజీలేని పోరాటాలు

## - ఎస్ ఎఫ్ ఐ నాయకులు శ్రీనాథ్

**సూర్య, జగిత్యాల అర్బన్**

విద్యారంగా సమస్యలపై ఎస్ ఎఫ్ ఐ నిరంతరం పోరాటాలు చేస్తుందని జగిత్యాల పట్టణ నాయకులు శ్రీనాథ్ అన్నారు.భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మంగళవారం స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పట్టణ నాయకులు శ్రీనాద్ మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 1970 కేరళ రాష్ట్రం త్రివేంద్రం నగరంలో అధ్యయనం పోరాటం నినాదంతో నేటికీ 55 సంవత్సరాలు దేశంలో అందరికీ విద్య, ఉపాధి అవకాశాలు




కల్పించాలని,శాస్త్రీయ విద్యా విధానం అందించాలని పోరాటాలు చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా స్వాతంత్రం ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో ఈ దేశంలో పనిచేస్తున్న సంఘం ఎస్ఎఫ్ఐ విద్య రంగ సమస్యలపై పోరాటాలు చేయడంలో ఒక దిక్సూచిగా ఎస్ ఎఫ్ ఐ ఉన్నదని చెప్పారు. ప్రభుత్వాలు విద్యను పూర్తిగా కార్పొరేటికరణ, ప్రైవేటీకరణ చేస్తున్నాయని శ్రీనాథ్ విమర్శించారు.శాస్త్రీయ విద్య విధానం అందించాలని, బడుగు బలహీన వర్గాలు విద్యార్థులకు కామన్ విద్య విధానము అందించాలని ప్రభుత్వాలపై పోరాటాలు చేయడం జరుగుతుందన్నారు.రానున్న రోజుల్లో ప్రభుత్వ విద్యారంగం పరిరక్షణ కోసం మహనీయులను ఆదర్శంగా తీసుకుని ఉద్యమిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చందు, శివ, వరుణ్, అనిల్, రాకేష్ పాల్గొన్నారు.

# వృద్ధుల సంరక్షణకు ప్రత్యేక చట్టాలు

## - జిల్లా సంక్షేమాధికారి డాక్టర్ బి. నరేష్

**సూర్య, జగిత్యాల**




తల్లిదండ్రులు,వృద్ధుల పోషణ సంరక్షణకు ప్రత్యేక చట్టాలున్నాయని జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బి. నరేష్ అన్నారు. మంగళవారం జిల్లా సంక్షేమ అధికారి ఛాంబర్లో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఆధ్వర్యంలో రూపొందించిన వయోధికుల సంరక్షణ చట్టం పుస్తకాలను జిల్లా సంక్షేమ అధికారి ఆవిష్కరించారు. 2025 డైరీని అసోసియేషన్ ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ నిరాదరణకు గురవుతున్న వృద్ధులకు సేవలు అందిస్తు, వారి సమస్యలను ఆర్డీవోల దృష్టికి తెస్తూ పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న హరి ఆశోక్ కుమార్‌ను వారి సంఘ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత రెడ్డి, ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.ఆశోక్ రావు, ఎం.డి.ఇక్బాల్, జాఫర్, యాకూబ్ హుస్సేన్, సంక్షేమ కార్యాలయం సూపరింటెండెంట్ చంద్రమోహన్, ఎఫ్.ఆర్.ఓ.కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సత్యం పేరుతో నారుమడి

## - వీరాభిమానం చాటుకున్న యువజన నాయకుడు

**సూర్య, మల్యాల**




తను సాగు చేసు కుంటున్నా వరి పొలంలో నారు మడిలో ఎమ్మెల్యేపై ఉన్న అభిమానాన్ని చాటుకున్న ఓ యువ నాయకుడు. వివరాలలోకి వెళితే జగిత్యాల జిల్లా మల్యాల మండలం తాటి పెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల యువజన అధ్యక్షుడు కంచర్ల లక్ష్మణ చారి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంపై ఉన్న అభిమానంతో తనకున్న వ్యవసాయ ఎకరం భూమిలో వరి నారుమడిలో ఎమ్మెల్యే సత్యం పేరుతో అక్షరాల రూపంలో నారుమడిని పోశారు. ప్రస్తుతం నారు పోసి 20రోజులు కావస్తుంది. మరో వారం రోజులలో వరి నాటును వేయనున్నారు. ఈ క్రమంలో వరి నారు ఎదుగుతున్న క్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేరుతో పెంచుతున్న నారు మడిని చూసి చూపరులను ప్రత్యేకంగా ఆకర్షిస్తుంది. లక్ష్మణ అటు కాంగ్రెస్ పార్టీ యువజన మండల అధ్యక్షులుగా పనిచేశారు. ఇటు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంపై ఉన్న వీరాభిమానంతో ఏకంగా నారుమడిలో ఎమ్మెల్యే సత్యం పేరుతో అక్షరాల రూపంలో నారు పోసి తన వీరాభిమానాన్ని చాటుకోవడంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# పురపాలక సంఘంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**సూర్య కోరుట్ల టౌన్**




పట్టణంలోని పురపాలక సంఘంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మమత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. పారిశుధ్య కార్మికులకు హెల్త్ చెకప్‌లు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో



మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, వార్డు కౌన్సిలర్లు, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, మున్సిపల్ సిబ్బంది, మమత మల్టీ స్పెషాలిటీ సిబ్బంది,పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూరు దాన్యం కొనుగోలు కేంద్రాన్ని జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్. లత మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొందరగా కొనుగోల్లు పూర్తిచేయాలని సిబ్బందికి సూచించారు. వారి వెంట జిల్లా పౌరాసరఫరాల శాఖాధికారి, జితేంద్ర కుమార్, బీర్పూర్ తహసీల్దార్ ముంతాజుద్దీన్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఫుడ్ ఇన్స్పెక్టర్, రాజేంద్రప్రసాద్, ఆర్ఐ రాహుల్, మాజీ సర్పంచ్ గుడిసె జితేందర్, రైతులు సెంటర్ నిర్వాహకులు, ప్యాక్స్ బీర్పూర్ సెక్రెటరీ అయ్యోరు తిరుపతి, సెంటర్ ఇన్చార్జ్ మహేష్ పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మిక సంఘ నాయకులకు సన్మానం


**సూర్య మెట్‌పల్లి**



ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా బర్ల లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా లంక శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా తాండ్ర సుమన్‌లు ఎన్నిక కాగా మెట్‌పల్లి పట్టణ మూడవ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ బర్ల లత రమేష్‌లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బర్ల సాయన్న, బర్ల సంతోష్, రాజు, రవి, శంకర్, అజిత్, శేఖర్, అర్జున్, కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా ముత్యాల రమేష్

**సూర్య మెట్‌పల్లి**



మెట్‌పల్లి నాయి బ్రాహ్మణ సేవా సహకార సంఘం అధ్యక్షుడిగా ముత్యాల రమేష్ విజయం సాధించారు. మంగళవారం పట్టణంలోని సంగత్ భవనంలో నిర్వహించిన ఎన్నికల్లో ముత్యాల రమేష్ విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. రమేష్ గతంలో ఏకధాటిగా 8 సంవత్సరాలు అధ్యక్షుడిగా కొనసాగారు. నూతన అధ్యక్షుడికి పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

# పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివి

**సూర్య జగిత్యాల**



పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. మంగళవార పదవి విరమణ అవుచున్న మునుగూరి గంగారాం మల్యాల పోచయ్యలను చైర్ పర్సన్ సత్కరించారు. ఈ సందర్భముగా మాట్లాడుతూ మునుగురి గంగారాం మల్యాల పోచయ్య మున్సిపాలిటీ ద్వారా ప్రజలకు అత్యంత ముఖ్యమైన పారిశుధ్య సేవలు ఎలాంటి లోటు పాట్లు లేకుండా అందించడం చాల గొప్ప విషయమని అభినందించారు. అలాగే ప్రతి ఉద్యోగికి పదవి విరమణ ఉంటుందని, వీరు శేష జీవితం సంతోషముగా, ఆయురారోగ్యాలతో ఆనందముగా ఉండాలని ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమములో కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్లు ఉద్యోగులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

బుధవారం 1 జనవరి 2025




# సింగరేణిలో 37 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్

## - ప్రస్తుతం 50 మెగా వాట్లా నుంచి 10 మెగా వాట్ల కాలనీలకు మార్పు

## - త్వరలో 22 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి ఆర్జీ -3 డివిజన్‌లో 37 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టు ను ఏర్పాటు చేయనున్నారు. రూ.150 కోట్ల తో టెండర్లు పిలవనున్నారు. 185 ఎకరాల్లో ఈ ప్లాంట్ నిర్మాణం జరగనున్నది. ఇందులో ఓసీపీ-1 డంప్ యార్డ్ పై 17 మెగావాట్లు,కింది భాగంలోని ఖాళీ స్థలంలో 22 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ల నిర్మాణం జరుపుతున్నారు. మరో రెండు నెలల్లో ఈ టెండర్లు పూర్తి అవుతాయి. ఇప్పటికే అర్జీ -3 లో డిసెంబర్ 2021 లో రూ.200 కోట్లతో, 250 ఎకరాల్లో, 50 మెగావాట్లు సోలార్ ప్లాంట్ విజయవంతంగా నడుస్తోంది. ఓసీపీ-1 ఓబి కుప్పల పై 105 ఎకరాలలో రూ.126 కోట్లతో 22 మెగావాట్ల సోలార్ ప్లాంట్ పనులు కొనసాగుతున్నాయి. అక్టోబర్-2022లో పనులు ప్రారంభమైన ఈ ప్లాంట్ డిసెంబర్-2023లో పనులు పూర్తి కావాల్సి ఉండగా, మార్చి-2025 వరకు పనులు పూర్తి అయ్యే అవకాశం ఉంది.

**- సుమారు రూ. 210 కోట్ల లాభాలు**

ఆర్జీ -3 డివిజన్ సెంటినరీ కాలనీ ప్రాంతంలో నడుస్తున్న 50 మెగా వాట్ల ప్లాంట్ మూడేళ్లు పూర్తి చేసుకుంది. 2024-25లో ఇప్పటి వరకు సుమారు 4.60 కోట్ల యూనిట్లు సోలార్ (సౌర) విద్యుత్ ఉత్పత్తి చేసింది. ప్రతి ఏటా సుమారు




రూ.70 కోట్ల వరకు లాభాలు గడిస్తుంది. మూడు సంవత్సరాలలో రూ. 210 కోట్ల లాభాల వరకు సంస్థ గడించిందని చెప్పవచ్చు. ముఖ్యంగా సీ&ఎండీ నునావత్ బలరాం నాయక్, డైరెక్టర్లు జి.వెంకటేశ్వర్ రెడ్డి, డి.సత్యనారాయణ రావు ఆదేశాలతో అర్జీ -3 జీ.ఏం నరేంద్ర సుధాకర రావు, ఈఅండ్ఏం ఏజీఎం వై.వి శేఖర్ బాబు సూచనలతో ఎస్.ఈ పీ.పైడేశ్వర్ ఆధ్వర్యంలో లాభాలు గడిస్తున్నాయి.

**- 10 మెగావాట్లు డొమెస్టిక్‌కి వాడుకోవడానికి నిర్ణయం**

సెంటినరీ కాలనీ ఆర్జీ-3లోని 50 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో 10 మెగావాట్ల సోలార్ విద్యుత్తును డొమెస్టిక్ కాలనీలకు వాడుకోవాలని నిర్ణయించారు. ఈ మేరకు జీఎం నరేంద్ర సుధాకర్ రావు, ఈఅండ్ఎం ఏజీఎం వైవి శేఖర్ బాబు సూచనలతో ఎస్ ఇ పి. పైడేశ్వర్ ఈ పనులను పర్యవేక్షిస్తున్నారు. ప్రతి నెల 10 మెగావాట్ల ద్వారా 1.44 లక్షల యూనిట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. 132 కెవి సబ్ స్టేషన్ లో ఎన్పీడీసీఎల్ విద్యుత్ బదులుగా, సోలార్ విద్యుత్ కు కనెక్షన్ ఇవ్వనున్నారు. సోలార్ విద్యుత్ ఒక్క యూనిట్‌కు 7 పడుతుంది. ఈ జనవరి మొదటి వారంలో ఈ విద్యుత్‌ను వాడకంలోకి తీసుకొనిరానున్నారు.

**- సోలార్ పవర్‌పై సింగరేణి యాజమాన్యం దృష్టి**
**ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు**



సింగరేణి సీఅండ్ఎండీ నునావత్ బలరాం నాయక్ సోలార్ విద్యుత్ పై పూర్తి స్థాయిలో దృష్టి సారించారు. ఈ క్రమంలోనే ఆర్జీ-3 డివిజన్‌లో ఇప్పటికే 50 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ లాభాల బాటలో నడుస్తుంది. మూడు సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ప్రస్తు తం 22 మెగావాట్ల సోలార్ ప్లాంట్ పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం మరో 37 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణానికి టెండర్లు పూర్తి కానున్నాయి.

# క్రికెట్ టీమును అభినందించిన జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపాల్

## - జిల్లా క్రికెట్ లీగ్‌లో విజేతగా నిలిచిన జేఎన్టీయూ టీం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కరీంనగర్‌లో జరిగిన ఈనాడు జిల్లా స్థాయి క్రికెట్ లీగ్ మ్యాచ్‌లో సెంటినరీ కాలనీలోని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. వాగ్దేవి డిగ్రీ కళాశాల విద్యార్థులతో తలపడ్డారు. వాగ్దేవి కళాశాల విద్యార్థులు టాస్ గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన వాగ్దేవి కళాశాల విద్యార్థుల 82/6 స్కోరు సాధించారు. దీనిలో బౌలర్ ఎల్. నిఖిల్ 2 ఓవర్లు-14 పరుగులు-వికెట్లు తీశాడు. బౌలర్ ఎస్.గణేష్ 3 ఓవర్లు-13 పరుగులు-5 వికెట్లు తీశాడు. 83/5 పరుగులు జేఎన్టీయూ కళాశాల విద్యార్థులు చేసి గెలుపొందారు. బ్యాట్స్ మెన్ జి. సత్య తేజ 15 బంతుల్లో 20 పరుగులు (2 ఫోర్లు) చేశారు. ఎస్.అరవింద్ 21 బంతుల్లో 24 పరుగులు (3 ఫోర్లు, 1 సిక్స్) చేశారు. జేఎన్టీయూ కళాశాల 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ టోర్నమెంట్‌లో సత్య తేజ, అరవింద్, కార్తికేయ, వేణు, విష్ణు రాథోడ్, లోకేష్, రవి, నిఖిల్, గణేష, ధీరజ్, ప్రకాష్, సాయి తేజ, ఆకాష్, రమేష్, అబ్దుల్ రెహమాన్, లోజన్‌లు పాల్గొ న్నారు. వీరికి మొదటి బహుమతిగా రూ.5 వేల నగదును అందించారు. ఈ సందర్భంగా సెంటినరీ కాలనీలోని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం రాత్రి సంబ రాలు జరుపుకున్నారు. బాణసంచా పేల్చారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చెరుకు శ్రీధర్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ పింగళి కృష్ణారెడ్డి, సుమన్ రెడ్డిలు అభినందించారు.

# కంఫర్ట్ గ్రామర్ స్కూల్‌లో 'కలర్స్ డే'

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని కంఫర్ట్ గ్రామర్ స్కూల్ లో ఘనంగా కలర్స్ డీ వేడుకలు మరియు నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సౌమ్య, వినయ్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖ, సంతోషాలతో, విజయాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిల్లల నృత్యాలు, వేషదారులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ కోలేటి మారుతి, వ్యాపార స్తులు కోలేటి అంజన్న, కోలేటి వేణు తల్లి కోలేటి సుశీల ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని మంగళవారం పలువురు నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సుశీలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు కోలేటి రమేష్, సీనియర్ పాత్రికేయులు జబ్బార్ ఖాన్, పీవీరావు, నాయకులు సందేవేన కుమార్, తన్నీరు ప్రదీప్, కోలేటి సురేష్, విద్యుత్తు లైన్ మెన్ కలవేన సదానందం పాల్గొన్నారు.

# నూతన వాహనాన్ని ప్రారంభించిన మంత్రి

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నూతన వాహనాన్ని మంగళవారం ప్రారంభించారు. కమాన్ పూర్ మండల శాఖ అధ్యక్షుడు వైనాల రాజు ఇటీవల కొనుగోలు చేసిన నూతన కారును బంజర హిల్స్ లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి ప్రారం భించారు. ప్రారంభించిన అనంతరం తానే స్వయంగా వాహనాన్ని నడి పారు. నూతన వాహనాన్ని కొన్న వైనాల రాజుకి మంత్రి శ్రీధర్ బాబు శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వెంట జూలపల్లి మాజీ సర్పంచ్ వైనాల అనిత పాల్గొన్నారు.

# మంత్రి ఆదేశాలతో రూ.2.50 లక్షల ఎల్‌ఓసీ మంజూరు

**సూర్య, సెంటినరీ కాలనీ**



పేద ప్రజలకు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అండగా నిలుస్తున్నారు. అనారోగ్య బాధితులకు మంత్రి శ్రీధర్ బాబు అధిక మొత్తంలో ఎల్ఓసిలు మంజూరు చేపిస్తూ భరోసా కల్పిస్తున్నారు. మంథని నియోజకవర్గం కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామానికి చెందిన పోలు దాసరి సాకేత్ వర్మ గుండె వైద్య చికిత్సకు సంబంధించిన నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సహాయం కొరకు తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను సంప్రదించగా వెంటనే స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2 లక్షల 50వేల ఎల్ఓసీ మంజూరు చేయించారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు మంగళవారం వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎల్ఓసి పత్రాలను అందజేశారు. 2 లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేయించి అండగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబు కు సాకేత్ వర్మ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# అంగన్వాడి సెంటర్‌కు స్థల సేకరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో అంగన్వాడి సెంటర్-1 కు మంగళవారం స్థల సేకరణ కు సర్వే నిర్వహించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాలతో తహ సీల్దార్ బొర్కారి రామచంద్రరావు ఆధ్వర్యంలో మండల సర్వేయర్ నాగండ్ల రాధిక గ్రామపంచాయతీ ఆవరణలో స్థలము ను కొలతలు తీసుకోవడం జరిగింది. మంథని ఐసీడీఎస్ సీడీపీవో పుష్పలత ప్రతిపాదనలతో ఈ సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ పల్లె అనిత, గ్రామ స్పెషల్ ఆఫీసర్ మబ్బు. వాసవి,పంచాయతీ సెక్రటరీ భూసారం రమేష్, అంగన్వాడీ టీచర్ జి.పద్మ పాల్గొన్నారు.

# చిన్నారి పుట్టినరోజు... పలకలు అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో అంగన్వాడి సెంటర్‌లో మంగళవారం చిప్ప అశ్విత అనే విద్యార్థిని పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ చిన్నారి తల్లిదండ్రులు చిప్ప మౌనిక- కుమార స్వామి తమ వంతుగా పాఠశాలకు 25 పలకలను అందించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ పల్లె అనిత, గ్రామ స్పెషల్ ఆఫీసర్ మబ్బు, వాసవి, పంచాయతీ సెక్రటరీ భూసారం రమేష్, అంగన్వాడీ టీచర్ జి.పద్మ పాల్గొన్నారు.

# లక్ష్య సాధనకు డప్పుల చప్పుడు

## - 3న రథయాత్ర ప్రారంభం - రామంచ భరత్



**సూర్య, హుజురాబాద్**

మాదిగల హక్కుల సాధన కోసం డప్పుల చప్పుడు కొడుతూ రథయాత్ర మొదలు పెడుతున్నట్లు మాదిగ కళా మండలి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి రామంచ భరత్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ డివిజన్ ముఖ్య కళా నాయకుల సన్నాహక సమావేశం పట్టణంలోని బిఎస్ఆర్ గార్డెన్ లో మండలి జిల్లా అధ్యక్షులు అంబాల ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ, మహా కళా ప్రదర్శన నిర్వాహణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఏపూరి సోమన్నల నేతృత్వంలో ఫిబ్రవరి 3న హైదరాబాద్ లో జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా కళా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈనెల 3న ఇల్లందకుంట మండలం కనగర్తి నుండి కళాకారుల రథయాత్ర ప్రారంభం అవుతుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ జెండా పట్టుకుని మందకృష్ణ పోరాడుతున్నారని, వారు చేపట్టిన కవాతుకు మద్దతుగా మాదిగలంతా సహకరించాలని అన్నారు. ఎస్సీలలో ఉన్న 59 కులాల్లో కేవలం ఒక కులం మాత్రమే వృత్తి రేకంగా ఉందని అన్నారు. అన్ని ఉద్యమాల్లో, రాజకీయ పార్టీల గెలుపు ఓటములలో కళాకారుల పాత్ర ఉందని అన్నారు. మొట్ట మొదటిసారిగా తమ హక్కుల సాధన కోసం డప్పులు కొట్టబోతున్నామని అన్నారు. జనవరి 3 నుంచి ఫిబ్రవరి 3 వరకు వెయ్యి గొంతుల - లక్ష డప్పులు కళానాయకుల కవాతు కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక కులు మందకృష్ణ సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రారంభించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, ఎమ్మెస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి, నాయకులు రుద్రారపు రామచంద్రం, మారేపల్లి శ్రీనివాస్, తునికి వసంత్, వేల్పుల రత్నం, శ్రీపతి వేణు, మిడిదొడ్డి శ్రీనివాస్, రామ్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

# రీజన్ కాన్ఫరెన్స్ ఘన విజయం



**సూర్య, కరీంనగర్ టౌన్**

కరీంనగర్, కరీంనగర్లోని కె ఎస్ ఎల్ కన్వెన్షన్ యందు రీజియన్ చైర్మన్ లయన్ కొండ రాంబాబు గారి ఆధ్వర్యంలో జరిగిన రీజన్ కాన్ఫరెన్స్ ఘన విజయం సాధించింది. ఈ రీజన్ కాన్ఫరెన్సు ఈ ప్రాంతంలోని 12 లయన్స్ క్లబ్‌లకు చెందిన 400 మందికి పైగా లయన్స్ సభ్యులు తమ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి గుమ్మడి గిరిధర్ పాల్గొని, ఉత్తమ అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులకు అవార్డులు ప్రదానం చేశారు. అలాగే, ముఖ్య అతిథి, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు చిదురు సురేష్, కొండా వేణు మూర్తి, జోన్ చైర్మన్లు చింతల కిషన్ పాటేల్, కమురి తిరుమలేష్ గుప్తాలు కూడా పాల్గొన్నారు, వివిధ రంగాలలో సేవలందించిన లయన్స్ సభ్యులకు వ్యక్తిగత అవార్డులు ముఖ్య అతిథి చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ రీజియన్ కాన్ఫరెన్స్ చైర్మన్ లయన్ కొండ రామ్ బాబు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి శ్రీ మామిడి గిరిధర్ తమ ప్రసంగంలో భారతదేశం యొక్క ప్రగతి, సంయుక్త కుటుంబాల ప్రాముఖ్యత, సైనిక రంగంలో భారతదేశం సాధిస్తున్న అభివృద్ధి, దేశీయంగా తయారీ చేయబడుతున్న సైనిక పరికరాలను వివిధ దేశాలకు ఎగుమతి చేయడం వంటి అంశాలపై ప్రసంగించారు. ప్రగ్యా భారతి సేవల గురించి సవివరంగా వివరించారు. అలాగే, డాక్టర్ భాస్కర్ మాదేకర్ రేకుర్తి ఛారిటబుల్ ఐ హాస్పిటల్ ద్వారా లయన్స్ సభ్యులు నిరుపేదలకు కంటి శస్త్రచికిత్సలు నిర్వహించడం ద్వారా సమాజసేవ చేస్తున్నందుకు లయన్స్ సభ్యులకు అభినందించారు.

# భగవతి మరియు ఆర్విన్ ట్రీ పాఠశాలలలో క్రీడా బహుమతుల ప్రదానోత్సవం

## - 2025 కాలమానిని ఆవిష్కరణ





**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

2024 సంవత్సరానికి ముగింపు పలుకుతూ 2025 సంవత్సరానికి స్వాగతం ఇస్తూ స్థానిక భగవతి-ఆర్విన్ ట్రీ పాఠశాలలో నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పాఠశాలల చైర్మెన్ బి. రమణరావు ఈ సంవత్సరం క్యాలండర్ను విడుదల చేశారు. అనంతరం రమణరావు క్యాలండర్ యొక్క ప్రత్యేకతను తెలిపారు. అనంతరం గత మూడు రోజులుగా నిర్వహించినటు వంటి క్రీడలకు బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించారు. ఫిట్ ఎక్స్ పో -2024 పేర నిర్వహించిన వివిధ రకాలైన క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ ని, సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల చైర్మెన్ బి.రమణరావు బహుమతులను అందజేశారు. అనంతరం రమణరావు మాట్లాడుతూ విద్యార్థులకు ఆటలంటే ఎంతో ఇష్టంగా ఉంటుందని అందుకే విద్యార్థుల్లో ఆటలపై మక్కువ పెంచాలనే ఉద్దేశంతో క్రీడలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందించామని అన్నారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి

## - ఎస్ ఐ తోట తిరుపతి



**సూర్య, వీణవంక**

నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని వీణవంక ఎస్ఐ తోట తిరుపతి సూచించారు. వీణవంక మండల కేంద్రానికి సంబంధించిన విద్యార్థులు, యువకులు, మేధావులకు రైతులకు వీణవంక ఎస్ఐ తోట తిరుపతి నూతన సంవత్సర శుభాకాంక్షలు ముందస్తుగా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా పట్టణంలో ఎలాంటి ఈవెంట్స్ ఏర్పాటు చేయడం కానీ గుంపులుగా ఉండి వేడుకల నిర్వహించడం కానీ చేయకూడదని అన్నారు. రాత్రివేళలో ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ మిగతా ప్రజలకు ఇబ్బందికరంగా ప్రవర్తించినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. నూతన సంవత్సరాన్ని కుటుంబ సభ్యుల సమక్షంలో సంతోషకరమైన వాతావరణంలో జరుపుకోవాలని ఆయన కోరారు.

# ప్రభుత్వ శిఖం భూమిని కాపాడండి

**సూర్య, జమ్మికుంట**



పట్టణంలోని నాయిని చెరువు సమీపం లో కొంతమంది కబ్జాదారులు చెరువు శిఖం భూమిని ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూన్నారని, భూమిని చదును చేసి ప్లాట్స్‌గా విక్రయిస్తున్నారని వార్డ్ కౌన్సిలర్ పోనగంటి విజయలక్ష్మి, మల్లయ్య విలేకరుల సమావే శంలో ఆరోపించారు సర్వే నెంబర్ 808/B/E/1లో గల 42 గుంటల భూమిలో 6గుంటల వరకు చెరువు శిఖం భూమిని కలుపుకొని ప్లాట్లుగా విక్రయిస్తున్నారని ఈ నెల 13న జమ్మికుంట తాసిల్దార్‌కు,జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. అదేవిధంగా మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడంతో స్పందించిన కమిషనర్ సర్వే నెంబర్ 808/B/ E/1లోని ప్లాట్ల ను రిజిస్ట్రేషన్ చేయవద్దని హుజురాబాద్ సబ్ రిజిస్ట్రార్‌కు లేఖ రాశారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం రెవెన్యూ అధికారులు, జిల్లా కలెక్టర్ ఈ విషయంపై స్పందించి బాధ్యుల పైన చర్యలు తీసుకొని బఫర్‌జోన్ పరిధిలోని చెరువు శిఖం భూమిని కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు ఈ కార్య క్రమంలో వార్డు కౌన్సిలర్ పోనగంటి విజయలక్ష్మి, మల్లయ్యతో పాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ఆల్ఫోర్ లో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ స్కూల్‌లో మంగళవారం ముందస్తు నూతన సంవత్సర వేడుకలు విద్యార్థుల ఆనందోత్సాల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా పలువురు చిన్నారుల నృత్యాలు అందరిని అలరించాయి. సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లల్లో చైతన్యాన్ని పెంచుతాయని, ప్రతి విద్యార్థి తాను మంచి పౌరుడిగా ఎదగాలని ప్రేరణ ఇవ్వడం, వేడుకలను సరదాగా, ఉల్లాసంగా నిర్వహించడంతో పాటు విద్యార్థులకు విద్యా, శీల సముపార్జనపై దృష్టి పెట్టాలని, అన్ని వయసుల విద్యార్థులు పాల్గొనేలా ప్రణాళిక రూపొందించాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు,యువత తమ లక్ష్యాల దిశగా ముందుకు వెళ్లాలి

## - మిత్రులకు శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**సూర్య, కొత్తపల్లి**

విద్యార్థులు, యువత తమ లక్ష్యాల దిశగా ముందుకు వెళ్లాలి అని సామాజిక సేవకులు ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఆతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. మిత్రులకు శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరంలో తాము ఎంచుకున్న లక్ష్యాలు దిశగా ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# పాఠశాలలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు

**సూర్య, గంగాధర**



పాఠశాలలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. గంగాధర మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామంలోని నరేంద్ర విద్యాలయం హైస్కూల్లో విద్యార్థులు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. గత సంవత్సరం మంచి చెడులను నెమలి వేసుకుంటూ భవిష్యత్తులో 2025 మంచి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఒకరికొకరు ముందస్తు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం గోపాల్ రెడ్డి, రాజేశం, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా ఇంగిలే రామారావు జన్మదిన వేడుకలు

**సూర్య, ఇల్లందకుంట**



హైదరాబాద్‌లో మంగళవారం ప్రణవ్ బాబు నివాసంలో ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంగిలే రామారావు జన్మదినం సందర్భంగా ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు రామారావును మంచి మనుసుతో నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొడిషాల పరమేశ్వర్, గోలి కిరణ్, ఎడ్ల కిషన్ రెడ్డి, మూడేత్తుల మల్లేష్, ఎండీ లాల్, ఎండీ సలీం హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల్లో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో మంగళవారం ముందస్తు నూతన సంవత్సర వేడుకలు విద్యార్థిని, విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలు తరగతి గదులను చక్కగా అలంకరింప చేసుకుని బోర్డుపై హ్యాపీ న్యూ ఇయర్ అంటూ అందంగా రాశారు. పాఠశాల ఆవరణలో అందమైన ముగ్గులను వేశారు. తరగతి గదిలో ఉపాధ్యాయులతో కలిసి కేక్ కట్ చేసి అందరికి పంచారు. పలు పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా విద్యార్థుల నృత్యాలతో పాఠశాల ఆవరణమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యాలు వి. వెంకటేశ్వర్లు, నారాయణ రెడ్డి, రాజ్ కుమార్, ప్రసాద్, గీతా, విన్సెంట్, కిరణ్ కుమార్, రవీందర్ రెడ్డి, రమణారెడ్డి, గోపాల్, వెంగళరావు, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాలువ గట్టు.. కబ్జా

## - నీటి పారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యం

## - కాల్వకు గండి నీరందక దిగువ రైతుల ఆందోళన

**సూర్య జూలపల్లి**

మండలంలో ఎస్సారెస్పీ ప్రధాన కాల్వ డి83 ద్వారా వారబంది పద్ధతిలో సాగునీరు విడుదలై నాలుగు రోజులు గడిచిన డి 83 ఉప కాలువ 9 ఆర్ దాని అనుబంధ కాల్వ 1 ఆర్ ద్వారా సుమారు 600 మీ.కూడా నీరందడం లేదని దిగువ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులు ముందస్తుగా దుక్కులు తయారు చేసుకొని రేపు ఎల్లుండి నీరు అందుతుందనే నమ్మకంతో మక్కలు విత్తుకుని ఎదురుచూస్తున్నారు.తలాపున డి 83 ప్రధాన కాలువ పారుతు కూతవేటు దూరంలో ఉన్న మా పంటచేలకు నిరందడం లేదని అధికారుల నిర్లక్ష్య వైఖరిపై మండిపడ్డారు.దీనంతటికీ కాలువగట్ల కబ్జా, ఎస్సారెస్పీ భూములను కబ్జా కాకుండా చూడాల్సిన అధికారుల ఉదాసీనత నిర్లక్ష్యం దిగువ రైతుల పాలిట గుదిబండగా మారింది. ఎస్సారెస్పీ కాల్వల నిర్మాణ సమయంలో 9 ఆర్ అనుబంధ కాల్వ 1 ఆర్ కు అవసరమైన గట్టు భూమిని అధికారులు సేకరించి కాలువ పొడవునా ఇరువైపులా గట్ల నిర్మాణం చేపట్టారు. కాగా కుడివైపున పంట పొలాలు ఉన్న రైతులు కాల్వల నిర్మాణ సమయంలో సేకరించిన స్థలం తమదే అన్న ధీమాతో





సేద్యానికి అనుకూలంగా గట్టుమట్టిని తొలగించి కాల్వ లైనింగ్ వరకు సాగు చేస్తుండటంతో గట్టు బలహీనపడి గండి ఏర్పడి చివరి ఆయకట్టు వరకు నీరందక దిగువ రైతులు మండిపడుతున్నారు. గండి పడటంతో పంట పొలాలు మునిగిపోతున్నాయని ఆందోళన చెందుతున్న కొందరు రైతులు 1 ఆర్ కాల్వకు నీరు ఎక్కువగా రాకుండా తూములో బండ రాళ్లు అడ్డుగా పెట్టడం వల్ల నీటి ప్రవాహం తగ్గి కొద్ది దూరం వరకే సాగునీరు అందుతుంది. చివరి ఆయాకట్టు రైతులు ఆదిలోనే ఎకరాకు 10000 పైనే పెట్టుబడి పెట్టిన పైకం నష్టపోతామేమోనని భయాందోళనకు గురవుతున్నారు. కాల్వ గట్ల కబ్జా వ్యవహారం కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్నా నీటిపారుదల శాఖ అధికారులు పట్టించుకోక పోవడంతో భారీ స్థాయిలో కాకతీయ కాలువ గట్ల పక్కన ఎస్సారెస్పీ స్థలాల్లో వ్యవసాయం చేస్తున్నారు.దీంతో ముందు కాల్వల సైడ్ వాల్స్ బలహీనపడే ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎస్సారెస్పీ కాల్వల స్థలాలను ఆక్రమించకుండా హద్దు వరకు కంచె ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుచున్నారు.

### 1 ఆర్ ఆయకట్టు రైతులకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలి



ఎస్సారెస్పీ అధికారులు వెంటనే స్పందించి 1 ఆర్ కాలువ గండి పడకుండా పటిష్టంగా గట్టు నిర్మాణం చేసి సాగునీరు అందేలా చర్యలు తీసుకుని దిగువ రైతుల పంట చేరవరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలి.

**- కూసుకుంట్ల వెంకట్ రెడ్డి, జూలపల్లి రైతు**

### 1 ఆర్ కాల్వ పరిధిలో రైతుల సమస్య తీర్చాలి



1 ఆర్ కాల్వ పరిధిలోని రైతుల సాగునీటి సమస్య పరిష్కారానికి నీటిపారుదల శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకొని, భవిష్యత్తులో సమస్య తలెత్తకుండా నీరందేలా చర్యలు చేపట్టాలి.

**- దొడ్ల రాజయ్య, జూలపల్లి రైతు**

### రైతులు ఆందోళన చెందవద్దు తక్షణమే సాగునీరు అందిస్తాం.

1 ఆర్ కాలువ పరిధిలోని రైతులు ఆందోళన చెందవద్దని తక్షణమే చర్యలు చేపట్టి చివరి ఆయకట్టు పంట చేల వరకు సాగునీరు అందించుటకు కృషి చేస్తామని, ఆక్రమణకు గురైన కాలువ గట్టు స్థలాలను గుర్తించి స్వాధీనం చేసుకుంటాం.ఎస్సారెస్పీ స్థలాలు,కాల్వ గట్లు కబ్జా చేస్తే సహించం కేసులు చేస్తాం.

**- శుభ కిషోర్, డిఈ, ఎస్సారెస్పీ నీటిపారుదల శాఖ**

## మైనర్ బాలికలపై అత్యాచారం కేసులలో నిందితునికి

# 60 సంవత్సరాలు కఠిన కారాగార జైలు శిక్ష

### - ప్రతి కేసులో రూ 1000/- జరిమాన - ముగ్గురు బాధిత బాలికలకు ఒక్కొక్కరికి 2 లక్షల రూపాయలు పరిహారం

### - జగిత్యాల ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్ట్ తీర్పు

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిదిలోనికి చెందిన ముగ్గురు మైనర్ బాలికల పై అత్యాచారం కేసు లో నిందితుడు శివరాత్రి ముత్తయ్య అనే వ్యక్తి కి జగిత్యాల ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు 60 సంవత్సరముల కఠిన కారాగార శిక్ష, ఒక్కొక్క కేసులో వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి నీలిమ తీర్పు చెప్పారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిదిలోనికి చెందిన ముగ్గురు మైనర్ బాలికల పై శివరాత్రి ముత్తయ్య అత్యాచారం చేసిన ఘటనలో నింది తుడిపై పోక్సో చట్టం కింద గొల్లపల్లి పోలీస్ స్టేషన్ లో అప్పటి ఎస్సై నరేష్ కేసు నమోదు చేయగా డిఎస్పి లు వెంకటస్వామి,రఘు చంధర్ కేసును విచారించడం జరిగింది. జిల్లా ఎస్పి ఆదేశాలమేరకు విచారణను వేగవంతం చేసిన పోలీసులు ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు కి ఆధా రాలు సమర్పించ గా పిపి రామకృష్ణారావు, కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షలను ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి నీలిమ మంగళవారం నిందితుని పై నేరం రుజువు కాగా నిందితుడికి ఒక్కొక్క కేసుకు 20 సంవత్సరాల చొప్పున మొత్తం 60 సంవత్సరములు కఠిన కారాగార జైలు శిక్ష, ఒక్కో కేసులో వెయ్యి రూపాయల జరిమాన, బాధిత బాలికలకు ఒక్కొక్కరికి 2 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్పి గారు మాట్లాడుతూ ... సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని



పోలీసులు, ప్రాసిక్యూషన్ వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ వేగవంతగా జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటం లో కృషి చేసిన పీపీ రామకృష్ణ రావు ,ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ గా డీఎస్పీలు రఘు చంధర్ , వెంకటస్వామి ,ఎస్.ఐలు సతీష్, నరేష్ , కోర్ట్ కానిస్టేబుల్స్ శ్రీధర్, లైజనింగ్ కానిస్టేబుల్స్ కిరణ్ లు నిందితునికి శిక్ష పడడం లో కోర్టుకు సాక్షాధారాలు అందించడం లో ప్రముఖ పాత్ర వహించడం జరిగిందన్నారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటం లో కృషి చేసిన పోలీసు అధికారుల ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## పాలసీ ప్రకారం ఇసుక రవాణా జరగాలి

### - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

### - ఇసుక రిచ్ వాగుల పరిశీలన...

**సూర్య మెట్‌పల్లి:-**



పాలసీ ప్రకారం మాత్రమే ఇసుక రవాణా జరగాలని అక్రమ ఇసుక రవాణా జరగకుండా పక్కాగా చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి భద్రత ఏర్పాటు చేయాలని మైనింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశించారు. మంగళవారం మెట్‌పల్లి మండలం ఆత్మకూర్ గ్రామం లో ఉన్న ఇసుక రిచ్ వాగులను ఆర్డీవో శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఏర్పాటు చేసిన ఇసుక రిచ్ ల ద్వారా మాత్రమే ఇసుక రవాణా చేయాలని తెలిపారు. తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది అక్రమ ఇసుక రవాణా జరగకుండా ఎప్పటికపుడు నిఘా ఉంచాలని తెలిపారు.అధికారులను సమన్వయం చేసుకుంటూ అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వాహనాలు పట్టుకుని సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా మైనింగ్ అధికారి జై సింగ్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రామకృష్ణ సంబంధిత అధికారులు ఉన్నారు .

## రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలి.

### - కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి కూనారం రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులను వేగవంతంగా పూర్తిచేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. రాబోయే సమ్మర్ సీజన్ లోపు ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఒక వైపు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.మంగళవారం పెద్దపల్లి కూనారం రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, 119 కోట్ల 50 లక్షల వ్యయంతో పెద్దపల్లి కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రభుత్వం నిర్మిస్తుందని తెలిపారు. పెద్దపల్లి కూనారం ఆర్.ఓ.బీ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన పెండింగ్ భూ సేకరణ డిమాండ్ నోటీస్ జనరేట్ చేసి ఆర్ అండ్ బి అధికారులకు అప్పగించాలని కలెక్టర్ సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదలైన నేపథ్యంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని, వచ్చే సమ్మర్ సీజన్ లోపు కనీసం ఒకవైపు ఆర్.ఓ.బీ పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకుని రావాలని కలెక్టర్ ఆదేశించారు. రైల్వే ఓవర్ బ్రిడ్జికి సంబంధించిన సర్వీస్ రోడ్డు పనులు సమాంతరంగా జరగాలని, వీటిని సమ్మర్ నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈఈ ఆర్ %డ%బీ భావ్ సింగ్, తహసిల్దార్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ లో సర్దార్ రవీందర్ సింగ్ ప్రచారం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నగరంలోని పలు ప్రయివేట్ విద్యాసంస్థలలో సర్దార్ రవీందర్ సింగ్ తన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ప్రచారంలో మాజీ మేయర్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ ఈ ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలో ఉన్నటువంటి పట్టభద్రులు నన్ను దీవించి గెలిపించాలని వారు కోరారు.ఈ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ కోసం వచ్చే నాయకుల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని వారు అన్నారు. ఎందుకంటే ఈరోజు కొందరు కేవలం తమ వ్యాపారాల కోసమే ముందుకు వచ్చి ఎన్నికలలో పోటీ ముందుకు వస్తున్నారు కానీ నేను మాత్రం విద్యార్థి దశనుండి పేద బడుగు బలహీన వర్గాల కోసం పనిచేస్తున్నాను కౌన్సిలర్‌గా, కార్పోరేటర్ గా, మేయర్ ఎప్పుడూ అవకాశం వచ్చిన ప్రజలకు దగ్గర ఉండి వారికి కావల్సిన మౌలిక వసతుల కల్పన కోసం పని చేశానని వారు అన్నారు. కరీంనగర్ ప్రజల కోసం రూపాయి పథకాలు రూపొందించడం జరిగిందని వారు అన్నారు. ఇప్పుడు నన్ను ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఈ నాలుగు జిల్లాలో ఉన్న పట్టభద్రులకు కేవలం ఒక్క రూపాయికే హెల్త్ ఇన్సూరెన్స్ పథకం తీసుకువస్తాను అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యోగ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్న కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, శాతవాహన యునివర్సిటీ జెఏసి చైర్మన్ చైతన్య తదితరులు ఉన్నారు.